తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
16 ఏప్రిల్ 2024
పేజీలు : 08





కాంగ్రెస్ పార్టీ సంక్షేమమే ద్యేయంగా,అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతోంది.మీ వాడిగా ఉంటా,మీతో నడుస్తా..ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఇవ్వండి అని విజ్ఞప్తి చేసారు.కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మహిళా నాయకులు కష్టపడి గెలుపు దిశగా కృషి చెయ్యాలి.



# కిరణ్ కుమార్ రెడ్డిని 70 వేల మెజార్టీ గెలిపించాలి

- కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- బిఎంఆర్ శార్ద కన్వెన్షన్‌లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్15(జనంసాక్షి) :**
పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఇబ్రహీంపట్నం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మాన్నెగూడ లోని బి ఎమ్ ఆర్ శార్ద కన్వెన్షన్ లో జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సబాధ్యక్షత వహించారు
ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి , ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి , భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గడ్డ కాంగ్రెస్ గడ్డ ఇబ్రహీంపట్నం ప్రజలు 70 వేల మెజార్టీతో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని.కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఏ కులస్తుడైన మతస్థుడైన మాకు ఒక్కటే. 2018 లో మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను 12 మందిని తీసుకొని తెలంగాణలో ప్రతిపక్షం లేకుండా చేసిండు కేసీఆర్ ఇష్ట రీతిన పరిపాలన కొనసాగించి బంగారు తెలంగాణను అప్పుల పాలు చేసి చిప్ప చేతికి ఇచ్చిండు కేసీఆర్ ఈ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ.

**మరో 20 ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది.**
మే13వ తారీకు వరకు కష్టపడి ప్రతి కార్యకర్త ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ప్రచారం చేసి విస్తృత స్థాయిలో తెలియపరచి భారీ మెజారిటీ తో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని అన్నారు ఈనెల 21న పెద్ద ఎత్తున భువనగిరిలో కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వస్తున్నారు కావున ఇబ్రహీంపట్నం నియోజక వర్గం నుండి50 వేల మంది తరలి రావాలి అని అన్నారు.భువనగిరి అభ్యర్థి చామలకిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన మిగితా 2లో



# రూ.4,78,71,931 నగదు

- 4వేల 802 లీటర్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేసాం
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**
పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు రూ.4,78,71,931 నగదు సీజ్ చేశామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ ఎస్ టి, పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ, బృందాల ద్వారా ఇప్పటి వరకు రూ.3 కోట్ల 94 లక్షల 77వేల 276 నగదుతో పాటు 83లక్షల 94 వేల 655 రూపాయల విలువ గల, ఆభరణాలు, ఇతర వస్తువులు, సీజ్ చేశారు. 4 వేల 802 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు, ఎక్సైజ్ శాఖ వారు 312 మందిపై కేసులు నమోదు చేసి, 326 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. 23 బెల్ట్ షాపులను మూసి వేశామని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా 897 లైసెన్స్ ఆయుధాలను, డిపాజిట్ చేయడం, 472 సిఆర్ పిఎఫ్ ద్వారా కేసులు నమోదు చేయడం జరిగింద న్నారు. 753 మంది బైండోవర్ చేశారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై 59 ఫిర్యాదులు రాగా, 37 గ్రీవెన్స్ కమిటీ ద్వారా రిలవెంట్ డాక్యుమెంట్స్ తో 2 కోట్ల 86 లక్షల 53 వేల 450 రూపాయల విలువ గల ఆభరణాలు, రిలీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల, అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు



**శంషాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, నాయకులు ఒక్కొక్కరుగా బి ఆర్ ఎస్ పార్టీని వదిలిపెట్ట కాంగ్రెస్ లో చేరుతున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్ గూడ గ్రామం నుండి మాజీ సర్పంచ్ సుజాత వెంకటేష్ గౌడ్, పెద్దగోల్కొండ మాజీ సర్పంచ్ లక్ష్మీ మోతియా నాయక్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, వార్డు సభ్యులు నందం గౌడ్, తూర్పు రాంరెడ్డి సురేందర్రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు 100 మంది రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, జీవన్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్, మైనార్టీ ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్, ప్రభాకర్ యాదవ్, మాజీ సర్పంచులు సిద్దేశ్వర ముదిరాజ్, మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, రాములు నాయక్,ఎన్ఎస్ యుఐ సభ్యుడు జిల్లా ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి రవి నాయక్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రేమ్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, సప్తగిరి గౌడ్, లక్ష్మయ్య, లింగం గౌడ్, కృష్ణ, రఘు, నరసింహ, ఇంద్రసేనారెడ్డి, లింగం, బన్నీ, మనోజ్, మల్లేష్, అహ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కొడంగల్ ఏప్రిల్15(జనం సాక్షి):**
వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అప్పాయి పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం పౌరసరపాల సంస్థ ద్వారా వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజు తాహసిల్దార్ బి.విజయకుమార్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అంజమ్మ, ఏపీఎం వెంకన్న ముందుగా పూజా కార్యక్రమం చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ మండలానికి చెందిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి ఐకెపి ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కేంద్రాలలోని రైతులకు మద్దతు అందుతుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. నాణ్యతతో తీసుకువస్తే ధాన్యానికి మంచి



ధర రూ. గ్రేడ్ (ఏ)రకం 2203,గ్రేడ్ (బి)రకం 2183లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బి. విజయకుమార్, ఏపిఎం వెంకన్న, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అంజమ్మ, సీసీ వాణిశ్రీ, రైతులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కూల్చివేత వ్యర్థాల (డెబ్రిస్) తొలగింపు కొరకు పెయిడ్ సర్వీస్

- జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

2

## మోడీతోనే అభివృద్ధి

- కేంద్ర ప్రభుత్వ నిధులతోనేమేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధి..
- ఏనుగు సుదర్శన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు

2

# వన నిర్మాణ కూల్చివేత వ్యర్థాల (డెబ్రిస్) తొలగింపు కొరకు పెయిడ్ సర్వీస్

**జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్**

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 15(జనంసాక్షి):**
హైదరాబాద్ నగరంలో నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాలను (సి,డి వేస్ట్/ డెబ్రీస్) డోర్-స్టెప్ నుండే తొలగించు సేవలను (పైడ్ సర్వీస్) అందిస్తున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. హైదరాబాద్ నగర పౌరులు తమ భవన నిర్మాణం, పునరుద్ధరణ మరియు మరమ్మత్తు నుండి ఉత్పన్నమయ్యే సిడి వ్యర్థాలను డోర్ స్టెప్ నుండి తీసుకొని వెళ్ళుటకు గాను నగదు చెల్లింపు సేవలను జిహెచ్ఎంసి ఆమోదించిన ఏజెన్సీల ద్వారా ఈ క్రింది సదుపాయాల ద్వారా పొందవచ్చు.జిహెచ్ఎంసి వెబ్ సైట్ www.ghmc.gov.in , మై జిహెచ్ఎంసి యాప్టోల్-ఫ్రీ నెంబర్ , సర్కిల్ వైస్ (i) 2-ఉప్పల్, 3- హయత్నగర్, 4-ఎల్బి నగర్, 5- సరూర్నగర్, 6-మలక్పేట్, 7-సంతోష్నగర్, 16-అంబర్పేట్, 19-యూసుఫ్గూడ, 20- శేరిలింగంపల్లి, 21-చందానగర్, 22 ఆర్సి పురం మరియు పఠాన్ చెరు, 23-మూసాపేట్, 24-కూకట్పల్లి, 25- కుతుబుల్లాపూర్, 26-గాజులరామారం సర్కిల్స్ కు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800-120-1159, వాట్సాప్ నెంబర్ 9100927073

(ii)8-చంద్రాయణ గుట్ట, 9-చార్మినార్ 10-ఫలక్ నూమ, 11-రాజేంద్రనగర్, 12-మెహదీపట్నం, 13-కార్వాన్, 14-గోషామహల్, 18-జూబ్లీహిల్స్, 1- కాప్రా, 15-ముషీరాబాద్, 17- ఖైరతాబాద్, 27- అల్వాల్, 28-మల్కాజ్ గిరి, 29-సికింద్రాబాద్ 30- బేగంపేట్ సర్కిళ్లకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్లు 1800-203-0033, వాట్సాప్ నంబర్ 7330000203. నగర పౌరులు వారి సి,డి వ్యర్థాలను తమ ప్రాంగణంలోని గేట్కు సమీపంలో నిల్వ చేసి, పైన పేర్కొన్న కమ్యూనికేషన్ మోడ్లలో ఏదైనా ఒకదాని ద్వారా వాటిని ఎత్తివేయడానికి అభ్యర్థనను పంపి సంబధిత నగదును జిహెచ్ఎంసి వారి సి,డి వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీ వారికి చెల్లింపు చేయవయును. వారు వెంటనే అవసరమైన వాహనాలను సమకూర్చి వ్యర్థాలు తీసికొని వెళతారు. సి అండ్ డి వ్యర్థాలతో ఇతర వ్యర్థాలను కలప వద్దని నగర పౌరులను కోరడమైనది.స్వచ్ఛ హైదరాబాద్ కోసం సేవలను వినియోగించుకోవాలి వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి, నీటి వనరులను రక్షించడానికి, వరదలను నివారించడానికి, భవిష్యత్ తరాలకు సహజ వనరులను అందించేలా సుస్థిరమైన స్వచ్ఛ హైదరాబాద్ కోసం నిర్మాణ కూల్చివేత వ్యర్థాల నిర్వహణ సజావుగా జరిగేలా ప్రజలు జిహెచ్ఎంసి ఆమోదిత సి,డి వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీల సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

# కర్మన్ గట్టు ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన విశాఖ శారదా పీఠాధిపతులు

**ఎల్బీనగర్,ఏప్రిల్ 15 జనం సాక్షి**



విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి వారు, ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర్ సరస్వతీ స్వామి వార్లు జంట నగరములలోని దేవలయముల సందర్శనలో భాగంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానమునకు శ్రీ స్వామి వారి దర్శనార్థము పరివార సమేతంగా విచ్చేసినారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస శర్మ, ఆలయ చైర్మన్ శ్రీ నల్ల రఘుమా రెడ్డి ఆలయ సాంప్రదాయ ప్రకారముగా స్వామీజి వారికి పూర్ణ కుంభముతో ఆలయ వేద పండితులు, అర్చకుల వేద మంత్రోచ్చారణలతో స్వాగతం పలికినారు. ఆలయ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి దంపతులు తమ స్వంత నిధులతో రూ.10, లక్షల వ్యయముతో తయారు చేయించి దేవస్థానమునకు విరాళముగా అందచేసిన శ్రీ ధ్యానాంజనేయ స్వామి వారి నూతన రథానికి పూజ్య శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి స్వయంగా పూజలు నిర్వహించి ఆవిష్కరించినారు.అనంతరము శ్రీ స్వామీజి శ్రీ ద్యానాంజనేయ స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరము భక్తులకు ఆశీర్వచనములు, సుభాషిత ప్రవచనము అందించినారు.

# నవగ్రహ ప్రతిష్ట, శ్రీ వెంకట శివ రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15 (జనం సాక్షి)**



మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కౌసల్య కాలనీలో నవగ్రహ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బండ్ర శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి లతో కలిసి 17వ డివిజన్ కౌసల్య కాలనీలో డివిజన్ కార్పొరేటర్, హాలే కమిటీ చైర్మన్ ఆగం రాజు ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవగ్రహ ప్రతిష్ట శ్రీ వెంకట శివ రామాలయ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకలలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దైవారాధనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయ నిర్మాణానికి కృషిచేసిన ఆలయ కమిటీ సభ్యులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షీట్ల దివాకర్ ,ఇంద్రజిత్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి ఆవుల జగన్ యాదవ్ ,నాగరాజు యాదవ్, తలారి సాయి ముదిరాజ్, స్థానిక నాయకులు కౌసల్య కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్15(జనంసాక్షి):**
మంచాల మండల పరిధిలోని రంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత రంగాపూర్ గ్రామంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఒకచోట కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు, ఒకటిగా ఆనందాన్ని పంచుకున్నారు పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని గత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కిరణ్ కుమార్ రెడ్డిని 70 వేల మెజార్టీ గెలిపించాలి

సోనియా గాంధీ కల నెరవేర్చడానికి నమ్మి మన గొంతు కోసినటువంటి టీఆర్ఎస్ పార్టీని కెసిఆర్ ను మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తరిమి తరిమి కొట్టారు.
ఏమాత్రం నిర్లక్ష్యం చెయ్యకుండా 30 రోజులు కార్యకర్తలు శ్రమిస్తే అప్పుడు అధికారంలో లేకున్నా 11 నియోజకవర్గాల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు ఎంత మెజార్టీ వచ్చిందో ఆ మెజార్టీ కంటే ఇప్పుడు ఎక్కువ రావాలి అన్నారుఈ కార్యక్రమంలో ఏఐసిసి మెంబర్ నారాయణ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి , టీపిసిసి వార్ రూమ్ చైర్మన్ పవన్ మల్లాది , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాల లక్ష్మీ , జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, జెడ్పిటిసి మహిపాల్ ,తుర్కయంజల్ మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ ,మున్సిపల్ అధ్యక్షులు కొత్త కుర్మ మంగమ్మ , సీనియర్ నాయకులు లక్ష్మీ పతి గౌడ్, కార్పొరేట్ రాజశేఖర్, గురునాథరెడ్డి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ బి బ్లాక్ ప్రెసిడెంట్లు యాదగిరి ,మల్రెడ్డి స్నేహ పాల్గొన్నారు.

# మోడీతోనే అభివృద్ధి..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (జనంసాక్షి)
గత భారాస ప్రభుత్వం చేసిన విచ్చలవిడి అవినీతి నియంతృత్వ పోకడలతో సాగించిన పాలనా వైఫల్యాల కారణంగా ఏర్పడిన వ్యక్తిరేకతను కొన్ని కృత్రిమ ప్రచారాల ద్వారా నిజమైన ప్రతిపక్షంగా బిజెపి పార్టీ చేసిన పోరాటాలను మారిపించేలా పడికట్టు పదజాలంతో ఇష్టారీతిన ఊకదంపుడు ఉపన్యాసాలకు తోడు ఇబ్బడిముబ్బడిగా హామీలతో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ లో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బొటాబొటి మెజారిటీ అధికారంలోకి వచ్చిండు అని మేడ్చల్ నియోజకవర్గం బిజెపి కాన్సెస్ట్ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..
గత ప్రభుత్వం చేసిన విధంగానే ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తి వైఫల్యాలు, ప్రధానంగా తెలంగాణ సమాజానికి ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీల్లో 13 అంశాల్లో కేవలం మూడు మాత్రమే, కంటి తుడుపుగా ప్రారంభించి, వాటిని కూడా ఆదరాబాదరాగా అమలు ప్రారంభించి, నేడు మళ్ళీ మాటల గారడీతో ప్రజల్ని మోసం చేస్తున్న అంశాన్ని తెలంగాణ సమాజం గుర్తిస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత భారాస పార్టీ లెక్కనే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలుకు ప్రామాణికం వంటి రేషన్ల కార్డులో జారీ చేయకుండా, అదారా బాదరాగా అమలు ప్రారంభించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ రాయితీ వంటి వాటిలో లక్షలాది మంది ప్రజలు వాటి పలాలకు దూరంగా ఉన్నారు.
రైతులకు పెంచి ఇస్తానన్న రైతు బంధు లేక ఒకవైపు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయకపోవడం వల్ల పెట్టుబడి సాయం లేకుండా ఇబ్బందులు పడుతూ పండించిన పంటకు 500 రూపాయల బొనస్ అమలు లేకుండా పంట కొనుగోలు కేంద్రాలు తెరవకుండా ఇష్టారీతిన పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తుంది. మేడ్చల్ నియోజకవర్గానికి సంబంధించి గత ప్రభుత్వంలో అసమర్థుడిగా కొనసాగి, కోట్ల రూపాయల అక్రమ సొమ్ముతో గెలిచిన మల్లారెడ్డి వల్ల జరిగిన నష్టం మళ్ళీ ఇప్పటికీ కూడా కొనసాగుతున్నట్లు కనిపిస్తుంది అన్నారు.ప్రశ్నించే గొంతుక పేరుతో మల్కాజ్ గిరి ఎంపిగా గెలిచి ఇక్కడ ప్రజల కొరకు ఎన్నడూ ప్రశ్నించకపోగా, ఎంపి పరిధిలోని స్థానిక సంస్థల సమావేశాలలో ఎన్నాడు పాల్గొనని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొరకు రహస్య మిత్రుడు భారాస బోయిన్ పల్లిలో కేటాయించిన భూమిలో, కార్యాలయ నిర్మాణం కొరకు మాత్రం 10 మే2023 నాడు కంటోన్మెంట్ బోర్డు సమావేశానికి హాజరై, నిర్మాణ అనుమతుల విషయం మాట్లాడడం తప్పించి, ఇక్కడి ప్రజల పక్షాన ఏ నాడు గొంతు వినిపించిన పాపన పోలేదు అన్నారు. ఈ విధమైన తన ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేలా, రోజుకొక కుంభకోణం విచారణ అంటూ లీకులు ఇస్తూ, పూట నడుపుతున్నారని సుదర్శన్ రెడ్డి అన్నారు.



**మోదీ తోనే అభివృద్ధి.. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి..**
దేశంలో గత పది సంవత్సరాలుగా స్వచ్ఛమైన భద్రతతో కూడిన పాలనను అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంతో పాటు మల్కాజిగిరి ప్రాంతం, అందునా మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్ లలో వందలాది కోట్లతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కేటాయించి, ఆయా ప్రాంతాల అభివృద్ధి కొరకు ఇతోధికంగా సహాయం చేయడం జరిగింది అన్నారు. మోడీ రైతుల కొరకు యురియాకు వేప పూత పోయడం వల్ల యూరియా కొరతను రూపు మాపారు. మన ఊరు మన బడి పథకంలో, రైతు వేదికల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, నాబార్డ్ నుండి సహాయం అందివ్వడం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గంలో నిర్మించి మల్లారెడ్డి అసమర్థత వల్ల, స్థానిక ప్రజలకు మంజూరు చేయకుండా ఉన్న రెండు పడకల ఇండ్ల నిర్మాణంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు మంజూరు చేశారని సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## బీరప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు హాజరైన కే యం ప్రతాప్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15 ( జనం సాక్షి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్ లో శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ నిర్వహించిన బీరప్ప స్వామి కామ రతి కళ్యాణ మహోత్సవానికి మాజీ డిసిసి అధ్యక్షులు కే యం ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా బీరప్ప స్వామి వేడుకలను స్థానిక కురుమ సంఘం నాయకులు ఐక్యమత్యంతో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారని ఆయన కొనియాడారు. దేవాలయ అభివృద్ధి కోసం కురుమ సంఘం నాయకులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీరప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నార్ల కంటి నాగేష్, అధ్యక్షుడు నార్ల కంటి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి చెవ్వ మహేందర్, గౌరిగే యాదయ్య, గురిగి సత్తయ్య, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, కుల్ఫీ సత్తయ్య, కుల్ఫీ మల్లేష్ ,నార్ల కంటి పెంటయ్య, గౌరిగి నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# వేడుకగా శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట

**కాప్రా, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**

ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శుభోదయం నగర్ కాలనీలో మూడు రోజులపాటు పండితులు శాస్త్రోక్తంగా యంత్ర ప్రతిష్ట చేసి సోమవారం శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ శ్రీ నల్ల పోచమ్మ ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలందరికీ గ్రామదేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందజేశానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బుచ్చన్న గారి శ్రీకాంత్ రెడ్డి, మహేష్ గౌడ్, నా రెడ్డి



రాజేశ్వర్ రెడ్డి, కంచగట్ల మల్లేష్, పాల్గుల శ్రీను, తోటకూర సురేష్ రెడ్డి, నరసింహారెడ్డి, చంచురెడ్డి, రామకృష్ణ, భాను, నాయకులు బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బాల్ నరసింహ, గోపాల్ యాదవ్, లింగంనాయక్ కరీమ్, నరసింహ, వెంకట్ రెడ్డి, నవనీత, నిర్మల, సంధ్య, గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- **నియోజకవర్గంలో అభివృద్ధి, ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తా : ఎంపీ రంజిత్ రెడ్డి**

రాజేంద్రనగర్ ఏప్రిల్15 ( జనం సాక్షి) పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థిగా హస్తం గుర్తుకు ఓటుసి తనకు మద్దతుగా పార్లమెంటుకు పంపించి గెలిపించాలని ఎంపీ రంజిత్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం ఎమ్మెల్సీ బాలమరి అధ్యక్షతన 1000 మంది ఎన్ ఎస్ యు ఎస్ సభ్యులతో ఉప్పర్ పల్లి లో కాంగ్రెస్ శ్రేణులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేల సంఖ్యలో ఎన్ ఎస్ యు కార్యకర్తలు ఉప్పరపల్లి నుంచి హైదర్గూడా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న చేవెళ్ల ఎంపీ ఎన్నికల్లో లక్షపైగా మెజార్టీతో గెలిపిస్తామని ఎన్ ఎస్ యుఐ నాయకులు వాగ్దానం చేశారు.ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించారో అదేవిధంగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అత్యధిక నిధులు తెచ్చి చేవల సెగ్మెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని అన్నారు. అలాగే పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలను గడపగడపకు పూర్తిస్థాయిలో అందిస్తానని, అలాగే ఎన్ ఎస్ యు ఐ



నాయకులకు పార్టీ ఆధ్వర్యంలో వాళ్ళ పోస్టులు తగిన గుర్తింపుతో నాయకులకు ఆరు గ్యారెంటీర పథకాలు అమలు పరుస్తామని హామీ ఇచ్చారు. దేశంలో పెట్రోలు, నిత్యవసర ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరిచి ప్రజల సొమ్మును కార్పొరేట్ సంస్థలైన అంబానీ, అదానీలకు ధార దత్తం చేస్తున్న కేంద్ర భాజపా ప్రభుత్వం కు ఓట్లతోనే గుణపాఠం చెప్పాలని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, డిసిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ప్రభుత్వ విప్ నరేందర్ రెడ్డి,పాడి పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,ఎన్ ఎస్ యు అధ్యక్షుడు దడ్డు ప్రవీణ్ కుమార్, కోరని బాల్రాజ్, అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ ,భాస్కర్ గౌడ్, మధు బాబు, కౌన్సిలర్లు కార్పొరేటర్లు ఎన్ఎస్యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు

# సమ సమాజ నిర్మాణ కర్తలు విశ్వబ్రాహ్మణులు



**మహేశ్వరం, ఏప్రిల్ 15(జనం సాక్షి) :**
సమాజంలో అన్ని జాతుల బాగుండాలని అన్ని జాతులకు సేవలు అందిస్తున్న విశ్వబ్రాహ్మణులేన ని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ అధ్యక్షులు కౌలే జగన్నాథం అన్నారు. నగరం లోని శ్రీ కాళికాదేవి ఆలయము ప్రాంగణంలో శ్రీ వైద్యనాథ్ ఆరోగ్య సేవా సమితి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో శ్రీ ఏకదండి పీఠాధిపతులు కర్ణాటక యాదగిరి మఠం కుమారస్వామి గురువు పాల్గొని ప్రసంగించారు .ఈ సభకు ముఖ్య అతిథులుగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ అధ్యక్షులు కౌలే జగన్నాథం, బీసీ కుల సంఘాల జేసి చైర్మన్ కుందారం గణేష్ చారి శ్రీ హోలిస్ట్ హాస్పిటల్ చైర్పర్సన్ రామచంద్రయ్య లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కమ్మరి మహేష్, రాష్ట్ర కార్యదర్శి మేడో జూ శంకరాచార్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ జాతి రత్నాలు శ్రీ వైద్యనాథ ఆరోగ్య సేవా సమితి అధ్యక్షులు సత్యానంద్ వారి కార్యవర్గం చిన్నపిల్లల ఆరోగ్యల గురించి ఒక మంచి సంస్థ ఏర్పాటు చేసిన అధ్యక్షులు కి ధన్యవాదాలు తెలిపారు. అన్ని రాష్ట్రాలకు విశ్వకర్మ సమ సమాజ నిర్మాణ కర్త విశ్వకర్మ పేరున విశ్వకర్మ కౌశ ల్ యోజన స్కీమ్ పెట్టి దాదాపు 15 కుల సంఘాలను ఆర్థికంగా ఆదుకోవడానికి గౌరవ ప్రధానమంత్రి గారు తీసుకురావడం నిజంగా హర్షించదగ్గ విషయం భూతా భవిష్యత్తు వర్తమానం గురించి 400 సంవత్సరాల పూర్వమే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు భవిష్యత్తులో కలియుగంలో ఏమి జరిగేది జరగబోయే దాని గురించి ముందే తెలియజేసిన మహానీయుడు వారి వారసులం మనం మనం కూడా సమ సమాజ నిర్మాణ కర్తలం సమాజంలో అన్ని జాతుల బాగుండాలని అన్ని జాతులకు సేవలు అందిస్తున్న విశ్వబ్రాహ్మణులునని తెలియజేశారు.



## అయ్యప్ప మహా పడి పూజ

**మొయినాబాద్, ఏప్రిల్ 15(జనం సాక్షి):**
మొయినాబాద్ మండలం అమ్డాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి. అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో అయ్యప్ప స్వామి పడి పూజను నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో సామ జగన్ రెడ్డి అన్నదాన కార్యక్రమం చేసారు.ఈ కార్యక్రమానికి పూజా పండితులు,గ్రామ చిన్నలు పెద్దలు అందరు పాల్గొన్ని విజయవంతం చేసారు.



## మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామంలో

# బొడ్రాయి, బీరప్ప పండుగ జాతర

**మొయినాబాద్, ఏప్రిల్ 15,(జనం సాక్షి):** ప్రపంచ ప్రఖ్యాత స్వామివారి జాతర లో పాల్గొనడం తన పూర్వ జన్మ సుకృతం అని భీమ్ భరత్ తెలిపారు ఇంతటి ప్రతిష్ట కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి తాము శాయశక్తుల అంకితభావంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు
తన మీద ప్రేమ చూపించిన ఆలయ నిర్వహకులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ,గౌరి సతీష్ గారు(రాష్ట్ర అధికార ప్రతినిధి),చేవెళ్ళ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడు పల్లి పెంట రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ మండల నాయకులు అంజనేయులు గౌడ్,యువజన నాయకుడు నరేష్ మరియు మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఖురాన్ అవతరించిన రోజే రంజాన్ మాసం

**ఓకరి పట్ల ఓకరు గౌరవంతో కలిసి మేలసి మేలగాలి.**
**మార్కజీ డైరెక్టర్ జమాతే ఇస్లామీ హింద్, హమీద్ మహమ్మద్ ఖాన్ సాహబ్.**




**తాండూరు ఏప్రిల్ 15(జనంసాక్షి) :** ఖురాన్ అవతరించిన రోజే రంజాన్ మాసమని మార్కజీ డైరెక్టర్ జమాతే ఇస్లామీ హింద్. హమీద్ మహమ్మద్ ఖాన్ సాహబ్ అన్నారు.
సోమవారం తాండూరు పట్టణంలోని సమద్ పంక్షన్ హాల్ లో జమాతే-ఇ-ఇస్లామీ హిందు ఆద్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత నే ప్రత్యేక గుర్తింపు లబించిందన్నారు. పవిత్రరంజాన్ మాసం నెల రోజులు పాటు కఠోర ఉపవాస దీక్షలు నిర్వహించడం ఎంతో భక్తి మార్గం అన్నారు.దనికులు తను సంపాదించిన దానిలో కోంత మేరకు బీదవారికి సహాయం అందజేయాలన్నారు.అపుడే అల్లా కృపకు పాత్రులవుతారని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులను గౌరవించాలని , భగవంతుని ప్రార్థించాలన్నారు.ఖురాన్ అవతరించిన రోజు కాబట్టి రంజాన్ మాసమన్నారు.రంజాన్ మాసంలో అన్యాయం, ఆక్రమాలకు పాలపడరాదని భక్తి శ్రద్దలతో అల్లానే ప్రార్థించాలని తెలిపారు.హిందూ ముస్లింలు కలిసి మేలసి బాహి బాహిగా మేలగాలన్నారు. ఓకరి పట్ల ఓకరు గౌరవం తో కలిసి మేలసి మేలగాలన్నారు.కష్టపడి పనిచేస్తేనే అబివృద్ధి సాద్యమన్నారు.ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, అబ్దుల్ రషీద్, అబిబ్ లాల ,అబ్దుల్ రావుఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలోకి పలువురు చేరిక

**కీసర, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**
మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుకు నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి శ్రయ శక్తుల కృషి చేస్తున్నానన్నారు. నాగారం మున్సిపల్ లోని వివిధ పార్టీల నుండి బీజేపీలోకి



చైర్మన్ చంద్రారెడ్డి సమక్షంలో పలువురు చేరారు. రాంపల్లి ఏరియా జూలకంటి రమేష్ వారి మిత్ర బృందంతో కలసి బిజెపిలో చేరారు. మేడ్చల్ నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టే లక్ష్యంగా కృషి చేస్తున్నానని చైర్మన్ చంద్రారెడ్డి తెలిపారు.

# ఎన్నికల అవగాహనతో ఫ్లాగ్ మార్చ్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 15 (జనం సాక్షి)**
2024 జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహనతో బ్యానర్ను చేత్తో పట్టుకుని గట్టి బందోబస్తు తో రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అత్తాపూర్ పీఎస్ పరిధిలో సి ఏ పి ఎఫ్, టి ఎస్ ఎస్ పి ఫోర్స్ తో ఫకీజా హోటల్, సిఖ్ చవానీ, 9 నంబర్, ఎంఎం పహాడీ, చింతల్మెట్ సులేమాన్ నగర్ నుండి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి విజయ్ కుమార్, రాజేంద్ర నగర్



జోన్ ఎసిపి టి.శ్రీనివాస్ , అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్రాంరెడ్డి, రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ నాగేంద్రబాబు, మైలార్ దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ మధు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.